క్లుప్తంగా

బీఆర్ఎస్ పార్టీకి మండల అధ్యక్షుడు రాజీనామా

గరిడేపల్లి : బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాణోతు జయరాంనాయక్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి శనివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సొంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించినా తమను అవమానించారని, దీంతో మానసిక వేదనకు గురయ్యామని పేర్కొన్నారు. అందుకే రాజీనామా చేస్తున్నామన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో 'జయ' విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

కోదాడ : అసోసియేషన్ ఫర్ మ్యాథమెటిక్స్ టీచర్స్ ఆఫ్ ఇండియా వారు ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన గణిత ఒలింపియాడ్‌లో తమ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు రెండవ లెవల్‌కు అర్హత సాధించినట్లు కోదాడలోని జయ పాఠశాల నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 నుంచి 10 తరగతుల వరకు విద్యార్థులు ఎంపికయ్యారని, వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పాఠశాల హెచ్ఎం చిలువేరు వేణు తెలిపారు.

వేణుగోపాలస్వామి ఆలయం మూసివేత


బూరుగడ్డలో ఆలయ ద్వారబంధనం చేస్తున్న అర్చకుడు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని పాక్షిక చంద్రగ్రహణం కారణంగా శనివారం మధ్యాహ్నం మూసివేశారు. ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, పంచామృతాలతో అభిషేకం, మంగళాశాసనం, మహానివేదన ఆరగింపు గావించారు. గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఉదయం 6 గంటల తర్వాత ఆలయం తెరవనున్నట్లు ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ లక్ష్మణరావు తెలిపారు.

మఠంపల్లికి నేడు ప్రజాస్వామిక వేదిక బస్సుయాత్ర

మఠంపల్లి : అవినీతి, నియంతృత్వ, దోపిడీ పాలన చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్ర ఈనెల ఆదివారం మఠంపల్లి మండలానికి చేరుకోనున్నట్లు ప్రజాస్వామిక వేదిక నాయకుడు ఎస్.భిక్షం, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్‌రావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. బస్సు యాత్రలో రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ వినాయకరెడ్డి, సీపీఐ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి జేవీ చలపతిరావు, ఆంధ్రజ్యోతి సంపాదకుడు శ్రీనివాస్, సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ తదితర విప్లవ పార్టీల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

సమగ్ర విచారణ చేయాలి


హైకోర్టుకు, గవర్నర్‌కు లేఖ పంపుతున్న చలిగంటి ప్రమీల

కోదాడఅర్బన్ : కాళేశ్వర ప్రాజెక్టుకు సంబంధించి మేడిగడ్డ బ్రిడ్జి పిల్లర్లు కుంగిపోవడంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి ప్రమీల కోరారు. ఈ మేరకు ఆమె శనివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, గవర్నర్‌కు లేఖలు పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంతెన పిల్లర్ల నిర్మాణం కింద ఇసుక, బొడ్డు నిక్షేపాలు ఉన్నాయని తెలిపినప్పటికీ కాసుల కక్కుర్తితో పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడి ప్రాజెక్టును లోపభూయిష్టంగా నిర్మించారని ఆరోపించారు. ఈ అంశంపై నిజనిర్ధారణ కమిటీ వేసి విచారించాలని కోరారు.

'బీఆర్ఎస్‌కు ప్రజలే గుణపాఠం చెప్తారు'

మోతె : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోతె మండలానికి ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగు నీటిని తామే అందిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని కాళేశ్వరం నుంచి ఎస్సారెస్పీ కాలువల్లోకి సాగు నీరు వస్తోందని నిరూపిస్తే కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. గృహలక్ష్మి, దళితబంధు మాటలకు పరిమితం అయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి వెళ్లిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడైన కాంగ్రెస్‌లోకి రావచ్చని పార్టీ తలుపులు తెరిచి ఉంటాయని తెలిపారు.

మోటార్లకు నీరందక కష్టాలు

- సాగర్ ఎడమ కాలువకు పైప్‌లైన్ ఏర్పాటు చేసుకొని వరి సాగు
- కాలువ అడుగంటడంతో చేతికొచ్చే దశలో పంటలకు నీటి కొరత
- ఎండిపోతున్న పొలాలు


నడిగూడెం సమీపాన అడుగంటిన సాగర్ కాల్వ డీప్‌కట్ ప్రాంతం

నడిగూడెం : మండలంలోని పలు గ్రామాల్లో చేతికొచ్చే దశలో ఉన్న పొలాలు నీరు లేక ఎండిపోయేలా ఉన్నాయి. ఈ ఏడాది వర్షాలు లేక కృష్ణా నీరు రాకపోవడంతో సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని పలు గ్రామాల రైతులు కేవలం బోర్లు, బావుల కింద వరి సాగు చేపట్టారు. అలాగే నడిగూడెంతో పాటు చాకిరాల, రామాపురం, సిరిపురం, నారాయణపురం, కాగితరామచంద్రాపురం, మునగాల మండల కేంద్రంతో పాటు, నారాయణగూడెం, కృష్ణానగర్ గ్రామాల సమీపాన ఉన్న సాగర్ కాల్వకు ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేసుకుని రైతులు వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రస్తుతం వరి పొలాలు పొట్ట దశతో పాటు, పలు గ్రామాల్లో గింజ పోసుకుంటున్నాయి. కానీ పొలాలకు నీరందకపోవడంతో పంటలు చేతికొస్తాయా లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రాత్రింబవళ్లు కాలువ వద్దే..

అయితే గత నాలుగేళ్లలో ఎన్నడూ లేనివిధంగా సాగర్ కాల్వలోని నీరు అడుగంటింది. నడిగూడెం, సిరిపురం వద్ద ఉన్న డీప్‌కట్‌లు దాదాపు 15 అడుగుల లోతు ఉంటుంది. ఈ ప్రాంతాలలో నీరు ఎక్కువగా నిల్వ ఉంటుంది. కానీ పొలాలు పొట్ట దశలో ఉండడంతో పాటు, ఈనే దశలో ఉండడంతో నీటి వినియోగం పెరిగింది. దీంతో డీప్‌కట్ ప్రాంతాలతో పాటు, మిగతా ప్రాంతాలలో కూడా నీరు అడుగంటింది. దీంతో రైతులు రాత్రింబవళ్లు కాపలా ఉంటూ కాల్వలో ఊరే కొద్దిపాటి నీటిని తమ పొలాలకు పెట్టుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ జలాలు నడిగూడెం, మునగాల మండలాలకు నీరు వెనుకకు వచ్చేవి. కానీ నాయకన్‌గూడెం వద్ద సాగర్ కాల్వకు గేట్లు మూసివేయడంతో నీరు వెనుకకు రావడంలేదు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి సాగర్ నీటిని విడుదల చేసి, ఎండిపోతున్న తమ పొలాలను కాపాడాలని నడిగూడెం, మునగాల మండలాలకు చెందిన రైతులు కోరుతున్నారు.

మూడు ఎకరాల పొలం ఎండిపోయేలా ఉంది



సాగర్ ఎడమ కాల్వపై కొన్నేళ్లుగా మోటారు ఏర్పాటు చేసుకొని సాగర్ నీటిని ఉపయోగించుకుంటూ మూడు ఎకరాల్లో వరి సాగు చేసుకుంటున్నాను. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగర్ కాల్వలో ఉన్నంత నీటిని ఉపయోగించుకున్నాం. సాగర్ నీరు నిలిపివేయడంతో చేతికొచ్చే దశలో ఉన్న పొలాలు ఎండిపోయే ప్రమాదముంది.

– గడ్డమీది జనార్దన్, రైతు చాకిరాల

నీటిని విడుదల చేయాలి



సాగర్ ఎడమ కాల్వ కింద పైపులైన్ ద్వారా నాకున్న నాలుగు ఎకరాల్లో వరి సాగు చేసుకుంటున్నాను. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది వర్షాభావం ఏర్పడింది. సాగర్ ప్రాజెక్టులోకి నీరు రాలేదు. దీంతో కాల్వ ఉన్న కొద్దిపాటి నీటితో సాగు చేపట్టాం. మరొక విడతలో కాల్వ నీటిని విడుదల చేస్తే తమ పొలాలను కాపాడుకుంటాం.

– ఏనుగుల వీరబాబు, రైతు, రామాపురం

ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు


పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, వేములూరు ప్రాజెక్టు మత్స్య సొసైటీ కార్యదర్శి కీసర వెంకన్న, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుడిగె నాగులు ఆధ్వర్యంలో 25 కుటుంబాలు శనివారం రాత్రి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కోదాడలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు బైరి వెంకటేశ్వర్లు, బాల సైదులు, అశోక్, పెదసైదులు, నరసింహారావు, శంకరయ్య, సైదులు, వెంకన్న, గంగరాజు, నవీన్, ఖాసీం, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, మఠంపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్, డీసీసీ అధికార ప్రతినిధి కుక్కల నాగరాజు తదితరులు ఉన్నారు.

ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సైదిరెడ్డి


ముస్లింల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ముస్లిం ఇమాం, మౌజన్‌ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీ నాయకులు షఫీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో హుజూర్‌నగర్, గరిడేపల్లి, పొనుగోడు, కీతవారిగూడెం గ్రామాలకు చెందిన యువత బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా శుక్రవారం రాత్రి గోవిందపురంనకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తులసీరామ్, సాయిచరణ్, నితిన్, అచ్యుత్, లోహిత్, యశ్వంత్, వినయ్, సాయికుమార్, నవీన్, శ్రీను, రవి, పండు, అరుణ్, అజయ్, వెంకన్న, లక్ష్మణ్, రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రి మార్చురీలో ఉన్న వెల్లటూరుకు చెందిన అల్వాల అప్పయ్య మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

ఎంపీ ఉత్తమ్‌పై అసత్య ప్రచారం తగదు


హుజూర్‌నగర్ : సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సైదిరెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


గరిడేపల్లి : కల్మలచెరువులో దిష్టిబొమ్మలు దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : ఎంపీ ఉత్తమ్‌పై మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారం చేయడం తగదని కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పీసీసీ ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు, పీసీసీ మాజీ సభ్యుడు సామల శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని ఇందిరా భవన్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, బూతు కమిటీ అధ్యక్షుల సమావేశంలో వారు మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఎంపీ ఉత్తమ్ ఈసీని కోరారని తెలిపారు. కానీ బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఎంపీ ప్రభుత్వ పథకాలను నిలిపివేయాలని ఈసీని కోరారని వక్రీకరించారని తెలిపారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యే ఇవన్నీ చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఇందిరా సెంటర్‌లో యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సైదిరెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్‌కుమార్, గెల్లి రవి, శ్రవణ్‌కుమార్, గల్లా వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, రాజానాయక్, అమరబోయిన సతీష్, జక్కుల మల్లయ్య, సైదా మేస్త్రీ, కృష్ణగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గోపిరెడ్డి, శివరామ్‌యాదవ్, వీరారెడ్డి, జైలు, ఉపేందర్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే దిష్టిబొమ్మల దహనం

గరిడేపల్లి : ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ మండలంలోని కల్మలచెరువులో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సైదిరెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే రైతుబంధు, దళితబంధు నిధులను విడుదల చేయాలని ఉత్తమ్ ఢిల్లీలో జాతీయ నాయకులతో కలిసి ఎన్నికల కమిషన్‌కు లేఖ అందించారని, కానీ బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మీసాల యోహాన్, మూలగుండ్ల విజయ, బచ్చలకూరి కృష్ణప్రసాద్, ప్రేమ్‌కుమార్, రమణ, నాగేష్, అనీల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నరసింహారావు, మట్టయ్య, సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో బీఆర్ఎస్ పార్టీ పతనం


కోనాయిగూడెంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గరిడేపల్లి : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో బీఆర్ఎస్ పతనం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లచ్యతండా, రంగాపురం, వెలిదండ, కోనాయిగూడెం, గడ్డిపల్లి, మర్రికుంట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామంజీగౌడ్, టీపీసీసీ సభ్యుడు పైడిమర్రి రంగనాథ్, కటకం రమేష్, మండల యూత్ అధ్యక్షుడు బచ్చలకూరి కృష్ణప్రసాద్, సత్యనారాయణ, చాంద్‌మియా, నాగేశ్వర్‌రావు, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, పరమేష్, మల్లారెడ్డి, యోహాన్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేస్తాం

సూర్యాపేట రూరల్ : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శనివారం ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా సూర్యాపేట రూరల్, రాజునాయక్‌తండా, లక్ష్మీతండా, బాలెంల, ఆరేగూడెం, దాస్‌తండా గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన పార్టీ బీజేపీ అని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీని సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తారా అని ప్రశ్నించారు. జనగర్జన సభకు జిల్లా నలమూలల నుంచి భారీ సంఖ్యలో హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెన్న శశిధర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఉప్పు శ్రీనివాస్, మండల నాయకులు మొండికత్తి శివాజీ, బోర రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

కోదాడలో బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడిస్తాం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీరాములు

మునగాల : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యను ఓడిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బుర్రి శ్రీరాములు స్పష్టం చేశారు. శనివారం మండలంలోని కలకోవలో సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకే అందాయని, అర్హులైన లబ్ధిదారులకు అందలేదని ఆరోపించారు. గత నాలుగున్నరేళ్లుగా అధికారంలో ఉన్న మల్లయ్యయాదవ్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిపైన ఆయన అక్రమ కేసులు బనాయించి దాడులు చేయించారని, అలాంటి వ్యక్తి ఓడిపోనని భావించి ఓట్ల కోసం చిల్లర రాజకీయాలు చేస్తూ బీసీ బిడ్డను, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తినని చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, మామిడి గోపయ్య, బట్టుపల్లి, ఉపేందర్, కొంపెల్లి కోటయ్య, బట్టుపల్లి సుందరయ్య, జీడయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ సభలో ఉద్యమకారులు పాల్గొనాలి


నడిగూడెంలో మాట్లాడుతున్న శశిధర్‌రెడ్డి

నడిగూడెం : కోదాడ పట్టణంలో ఆదివారం జరిగే సీఎం కేసీఆర్ సభలో ఉద్యమకారులందరూ పాల్గొనాలని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ సర్పంచ్ దున్నా సుధాకర్, పార్టీ నాయకులు మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, పేరెల్లి కోటయ్య, కుక్కడపు బాబు, దాసరి శ్రీను, దున్నా ప్రవీణ్, భోనగిరి ఉపేందర్, కాసాని సతీష్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి పాటుపడే వారికే మద్దతు

హుజూర్‌నగర్ : వికలాంగుల సంక్షేమం కోసం పాటుపడే వారికే అసెంబ్లీ ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని ఆ సంఘం నాయకులు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో మండల వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

బడుగుల రాజకీయ ఆధిపత్యమే ధ్యేయం


మాట్లాడుతున్న ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి అవిరెండ్ల జ్యోతి

హుజూర్‌నగర్ : బడుగుల రాజకీయ ఆధిపత్యమే తమ ధ్యేయమని ధర్మ సమాజ్ పార్టీ హుజూర్‌నగర్ అభ్యర్థి అవిరెండ్ల జ్యోతి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అణగారిన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బహుజనులంతా ఐక్యమత్యంతో ధర్మసమాజ్ పార్టీకి మద్దతు తెలపాలని ఆమె కోరారు. అగ్రవర్ణ పార్టీల అభ్యర్థులు పోటీ నుంచి విరమించుకొని స్వచ్ఛందంగా అణగారిన వర్గాలకు చెందిన ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జి.సైదులు, అవిరెండ్ల నాగేంద్రబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి


సమావేశంలో మాట్లాడుతున్న షేక్ యాకూబ్

గరిడేపల్లి : అవకాశవాద బీఆర్ఎస్, మతోన్మాద బీజేపీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. శనివారం మండలంలోని అబ్బిరెడ్డిగూడెంలో నిర్వహించిన సీపీఎం ప్రాంతీయ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరల నియంత్రణలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు మహిళలకు రూ.3వేలు, రూ.4 వేల పెన్షన్లు ఇస్తానని మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రేవూరి హుస్సేన్, మంగమ్మ, సుమలత, హుస్సేన్, వెంకన్న, భిక్షం, వీరస్వామి, ఉపేందర్, రాములమ్మ, బాలకృష్ణ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడు బసవయ్య మృతి

చిలుకూరు : చిలుకూరు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు మోత్కూరి బసవయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీపీఐ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు, చిలువేరు ఆంజనేయులు, బెల్లంకొండ ఉపేందర్, నాగేశ్వరరావు, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులు, సారా స్థావరాలపై దాడులు

- మద్యం, సారా స్వాధీనం
- పలువురిపై కేసులు నమోదు


స్వాధీనం చేసుకున్న మద్యం, ద్విచక్ర వాహనాలతో ఎక్సైజ్ సీఐ, ఎస్ఐలు

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని పలు మండలాల్లో బెల్ట్‌షాపులు, సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి పలువురిపై కేసులు నమోదు చేశారు. శనివారం హుజూర్‌నగర్‌లో ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లోని పలు బెల్టుషాపులపై దాడులు నిర్వహించి 57 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 10 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గరిడేపల్లిలో సారా అమ్ముతున్న కానుగ అంజమ్మ వద్ద నుంచి 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గారకుంటతండాకు చెందిన గుగులోతు తులశ్యా, బుల్లి ద్విచక్ర వాహనంపై గరిడేపల్లికి సారా తరలిస్తుండగా వాహనం సీజ్ చేసి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మేళ్లచెరువులో సారా కాస్తున్న శివబాలాజీతండాకు చెందిన బినావత్ నాగేశ్వరరావు ఇంటి నుంచి 30 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని వెయ్యి లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు వెంకన్న, జగన్ మోహన్‌రెడ్డి, దివ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి


చిలుకూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కోదాడరూరల్ : తమ్మరలో ప్రచారం..

నడిగూడెం : కోదాడ పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సభకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

చిలుకూరు : కోదాడలో ఆదివారం జరగబోయే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు శనివారం చిలుకూరు మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొండా సైదయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, ఎంపీటీసీ రమణనాగయ్య, పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ జనార్దన్, పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు పాషా, తదితరులు పాల్గొన్నారు.

తమ్మరబండపాలెంలో ఇంటింటి ప్రచారం

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని కట్టకమ్ముగూడెం రోడ్డులో బైపాస్ పక్కన ఆదివారం జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా నాయకురాలు షేక్.సైదాబీమీరా కోరారు. ఈమేరకు శనివారం పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం సభకు గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, కృష్ణయ్య ఉన్నారు.

బీఎస్పీ గెలుపునకు కృషి చేయాలి


మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్

నేరేడుచర్ల : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు కొండ భీమయ్యగౌడ్ కోరారు. శనివారం నేరేడుచర్లలో నిర్వహించిన హుజూర్‌నగర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బీఎస్పీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషిచేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు అమరారపు అబ్రహం, కొండమీది నర్సింహారావు, ఉపేందర్, రామస్వామి, సతీష్‌రెడ్డి, నాగార్జున, వెంకటేశ్వర్లు, మట్టపల్లి శ్రీదేవి, నాగుల్‌బీ తదితరులు ఉన్నారు.